




RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక




నల్లగొండ | epaper.news war.com | శుక్రవారం 21 ఆగస్టు 2026 | సంపుటి :16 సంచిక :132 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00



## 'వందేమాతరం'పై కాంగ్రెస్
# నిర్ణయం దేశాన్ని అవమానించడమే

ఇంటర్నెట్ డెస్క్:

'వందేమాతరం' విషయంలో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయంపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (జఔజ) 1937 నాటి తీర్మానాన్ని అనుసరిస్తూ జాతీయ గేయంలోని తొలి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలని నిర్ణయించడం దేశాన్ని అవమానించడమేనని ఆయన విమర్శించారు. ఈ నిర్ణయం జాతి వ్యతిరేకమని ఆరోపించారు.కాంగ్రెస్ తీసుకున్న ఈ నిర్ణయం కేవలం రాజకీయ నిర్ణయం కాదని, దేశ ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశమని అమిత్‌షా పేర్కొన్నారు. 'వందేమాతరం'పై కాంగ్రెస్ తీసుకున్న వైఖరికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

**భారత్ విభజనకు కాంగ్రెస్ విధానాలే కారణం**

కాంగ్రెస్ గతంలో అనుసరించిన సంతుష్టీకరణ విధానాల వల్లే దేశం రెండు ముక్కలైందని అమిత్‌షా ఆరోపించారు. గతంలో చేసిన తప్పుల నుంచి కాంగ్రెస్ ఎలాంటి పాఠాలు నేర్చుకోలేదని విమర్శించారు. 'వందేమాతరం' విషయంలోనూ అదే విధానాన్ని కొనసాగిస్తోందని అమిత్‌షా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పాకిస్థాన్ హైకమిషన్ బారికేడ్లు,
# ట్రాఫిక్ బొల్లార్డ్స్ తొలగించిన అధికారులు..

2

భారత్-పాకిస్థాన్ మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ పాక్‌కు భారత అధికారులు షాక్ ఇచ్చారు. న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ చుట్టూ ఏర్పాటు చేసిన బారికేడ్లు, ట్రాఫిక్ బొల్లార్డ్స్, ఇతర భద్రతా ఏర్పాట్లను తొలగించారు. దీంతో వీసా విభాగం సమీపంలోని క్యూలైన్ ఏర్పాట్లు, బారికేడ్లను జేసీబీ సాయంతో తొలగించారు.



## మాజీ ప్రధాని రాజీవ్
# గాంధీ జయంతి..

**ఆధునిక భారతదేశ నిర్మాణంలో రాజీవ్ గాంధీ కృషి**

**అగ్రనేతల ఘన నివాళి..**

భారతదేశ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతలు ఇవాళ (ఆగస్టు 20) ఘన నివాళులు అర్పించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలు ఆయనకు అంజలి ఘటించారు. వారంతా రాజీవ్ గాంధీ స్మారక చిహ్నమైన వీరభూమిని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పార్టీ షేర్ చేసింది. ఈ సందర్భంగా ఆధునిక భారతదేశ నిర్మాణంలో రాజీవ్ గాంధీ కృషి ఎప్పటికీ స్మరించుకోతగినది అని కాంగ్రెస్ పేర్కొంది. అలాగే, దేశవ్యాప్తంగా ఉన్న ఆ పార్టీ శ్రేణులు నేడు మాజీ ప్రధాని జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నాయి. ఎక్కడికక్కడ రాజీవ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్నారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటున్నారు.

వార్త 2లో



## 'ప్రక్షాళన' వివాదంపై మౌనం..
# కాంగ్రెస్ నేతల తీరుపై ఖర్గే అసంతృప్తి!

2

ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో తన ప్రసంగం అనంతరం చోటుచేసుకున్న 'ప్రక్షాళన' వివాదంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అసంతృప్తి వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యవహారంలో సొంత పార్టీ నేతలు తనకు బహిరంగంగా మద్దతు ఇవ్వకపోవడంపై ఆయన మనస్తాపం చెందినట్లు సమాచారం. బుధవారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో ఖర్గే ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.






2

## జెన్ జీ పేరుతో
# బెదిరింపులా? వైరల్ వీడియోపై వీకే సింగ్ కీలక వ్యాఖ్యలు

లద్దాఖ్‌లోని మినామార్గ్ చెక్‌పోస్టు వద్ద ఓ పర్యాటకురాలు భద్రతా సిబ్బందితో వాగ్వాదానికి దిగిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సిబ్బందిని ప్రశ్నించినట్లు వీడియోలో కనిపిస్తోంది.

## మంత్రి పొంగులేటి క్షమాపణ చెప్పడం
# సిగ్గుచేటు: ఎంపీ లక్ష్మణ్



2

రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈరోజు(గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. ఎవరు చెప్తే భూములను నిషేధిత జాబితాలో పెట్టారో మంత్రి పొంగులేటి చెప్పాలన్నారు. తెలంగాణలో ప్రజాపాలన లేదని.. దోపిడి పాలన ఉందని విమర్శించారు. భూదందాలు చేస్తూ ప్రజల భూములను లూటీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు నిషేధిత జాబితాలో చేరిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారంగా నడిపిస్తున్నారని వ్యాఖ్యానించారు.



2

# వన్ వేపై సర్‌ప్రైజ్ చెక్.. సామాన్యుడిలా బైక్‌పై కేబీఆర్‌కు సీపీ సజ్జనార్

హెచ్-సిట ప్రాజెక్టులో భాగంగా ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణ పనుల కారణంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఆగస్టు 18 నుంచి వన్-వే ట్రాఫిక్ విధానం అమలులోకి వచ్చిన విషయం తెలిసిందే.

## మంత్రి పొంగులేటికి
# సవాల్.. వివరణ ఇచ్చే వరకు కదిలేది లేదు

2



తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భారీ అవినీతికి తెరలేపారని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. మంత్రి అవినీతికి సంబంధించి అన్ని ఆధారాలు తన వద్ద ఉన్నాయని చెప్పారు. దీనిపై సీబీఐతో విచారణ జరిపించాలని, హౌస్ కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## విద్యార్థులు రోడ్లపై సమ్మె చేయడం
# బాధాకరం: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

2



# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి..

## పాకిస్థాన్ హైకమిషన్ బారికేడ్లు, ట్రాఫిక్ బొల్లార్డ్స్ తొలగించిన అధికారులు..

న్యూఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

భారత్-పాకిస్థాన్ మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ పాక్‌కు భారత అధికారులు షాక్ ఇచ్చారు. న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ చుట్టూ ఏర్పాటు చేసిన బారికేడ్లు, ట్రాఫిక్ బొల్లార్డ్స్, ఇతర భద్రతా ఏర్పాట్లను తొలగించారు. పాకిస్థాన్ హైకమిషన్ వెలుపల అనుమతి ఇచ్చిన పరిధికి బయట కొన్ని నిర్మాణాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో వీసా విభాగం సమీపంలోని క్యూలైన్ ఏర్పాట్లు, బారికేడ్లను జేసీబీ సాయంతో తొలగించారు. ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ వెలుపల పాక్ ఇలాంటి చర్యలకే పాల్పడింది. ఆ ఘటన జరిగిన మూడు రోజులకే భారత్ అధికారులు తీసుకున్న నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతో దీనిని 'టిట్ ఫర్ టాట్'గా పలువురు భావిస్తున్నారు. అయితే పాకిస్థాన్ హైకమిషన్ వద్ద నిర్మాణాల తొలగింపును ఇస్లామాబాద్‌లోని పరిణామాలకు ప్రతీకారంగా చేసినట్లు కేంద్రం నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. కాగా, ఇరుదేశాలు దౌత్య కార్యాలయాల చుట్టూ భద్రతా ఏర్పాట్లను తొలగించుకోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఇదిలా ఉండగా, జమ్మూకశ్మీర్‌లో ఇటీవల పర్యటించిన అమెరికా రాయబారి సెర్జియో గోర్ వ్యాఖ్యలు పాకిస్థాన్‌కు ఆగ్రహం తెప్పించాయి. భారత్‌లో జమ్మూకశ్మీర్ ముఖ్యమైన భాగమని ఆయన అనడంతో పాటు, కశ్మీర్ లోయలో భద్రతా పరిస్థితులు మెరుగుపడ్డాయని పేర్కొన్నారు. అమెరికా ప్రయాణ హెచ్చరికలను పునఃపరిశీలించే అవకాశం ఉందనీ సంకేతాలిచ్చారు. అమెరికా రాయబారి వ్యాఖ్యలపై పాకిస్థాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇస్లామాబాద్‌లోని అమెరికా ఛార్జ్ డి'అఫైర్స్ నాటలీ బేకర్‌ను పాక్ విదేశాంగ శాఖ పిలిపించుకుని నిరసన తెలిపింది. జమ్మూకశ్మీర్ అంశంపై తమ వైఖరిని పాకిస్థాన్ మరోసారి స్పష్టం చేసింది.

## 'ప్రక్షాళన' వివాదంపై మౌనం.. కాంగ్రెస్ నేతల తీరుపై ఖర్గే అసంతృప్తి!

ఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో తన ప్రసంగం అనంతరం చోటుచేసుకున్న 'ప్రక్షాళన' వివాదంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అసంతృప్తి వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యవహారంలో సొంత పార్టీ నేతలు తనకు బహిరంగంగా మద్దతు ఇవ్వకపోవడంపై ఆయన మనస్తాపం చెందినట్లు సమాచారం. బుధవారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో ఖర్గే ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. హల్ద్వానీలో తాను ప్రసంగించిన వేదికను అనంతరం 'శుద్ధి' చేశారనే అంశంపై ఆయన ఆవేదన వ్యక్తం చేసినట్లు పేర్కొన్నాయి. ఆగస్టు 8న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించిన అనంతరం ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీకి ఖర్గే వెళ్లారు. అక్కడ ఆయన ప్రసంగించిన వేదికను కొందరు 'ప్రక్షాళన' చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనపై ఖర్గే గతంలో బహిరంగంగానే స్పందించారు. తన ప్రసంగం అనంతరం అదే ప్రదేశంలో శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించడాన్ని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటన కుల వివక్షకు సంబంధించినదిగా పేర్కొంటూ బీజేపీపై విమర్శలు చేశారు. అయితే ఈ ఘటనతో తమకు ఎలాంటి సంబంధం లేదని బీజేపీ స్పష్టం చేసింది. ఈ వివాదంపై పార్టీకి చెందిన పలువురు నాయకులు తనకు మద్దతుగా స్పందించకపోవడం ఖర్గేను బాధించిందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ అధ్యక్షుడిగా ఉన్న తనకు ఇలాంటి సందర్భంలో నేతల నుంచి మద్దతు ఉంటుందని ఆయన ఆశించినట్లు తెలుస్తోంది. సీడబ్ల్యూసీ సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. సొంత పార్టీ నేతల మౌనం తనను నిరాశకు గురిచేసిందని ఖర్గే చెప్పినట్లు సమాచారం. పార్టీ అంతర్గతంగా ఈ అంశంపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

## జెన్ జీ పేరుతో బెదిరింపులా? వైరల్ వీడియోపై వీకే సింగ్ కీలక వ్యాఖ్యలు

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

లద్దాఖ్‌లోని మినామార్గ్ చెక్‌పోస్టు వద్ద ఓ పర్యాటకురాలు భద్రతా సిబ్బందితో వాగ్వాదానికి దిగిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వాహనాలను చాలాసేపు నిలిపివేయడంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేస్తూ సిబ్బందిని ప్రశ్నించినట్లు వీడియోలో కనిపిస్తోంది. తాము జెన్ జీ తరానికి చెందినవారమని పేర్కొంటూ, ఇలాంటి పరిస్థితులను అంగీకరించబోమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

### వాస్తవాలు తెలుసుకోవాలి: వీకే సింగ్

ఈ ఘటనపై మాజీ ఆర్మీ చీఫ్, కేంద్ర మాజీ మంత్రి జనరల్ వీకే సింగ్ స్పందించారు. సాయుధ బలగాలు దేశానికి రక్షణ కవచంలా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. సైనికులపై విమర్శలు చేసే ముందు అక్కడి పరిస్థితులు, వాస్తవాలను పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా సైనికులపై ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. దేశ రక్షణ కోసం విధులు నిర్వర్తిస్తున్న సైనికులకు ప్రజలు అండగా నిలవాలని ఆయన పేర్కొన్నారు.

అసలు మినామార్గ్ చెక్‌పోస్టు వద్ద ఏం జరిగింది? లద్దాఖ్‌లోని మినామార్గ్ ప్రాంతంలో వాహనాలను గంటల పాటు నిలిపివేయడంతో పర్యాటకురాలు భద్రతా సిబ్బందిని ప్రశ్నించినట్లు సమాచారం. కుటుంబాలతో, చిన్న పిల్లలతో ప్రయాణిస్తున్న వాహనాలను ఎందుకు ఎక్కువసేపు ఆపారని ఆమె నిలదీసినట్లు వైరల్ వీడియోలో కనిపిస్తోంది.

ఆ సమయంలో భద్రతా కాన్వాయ్ అక్కడికి చేరుకోవడంతో రహదారి పక్కకు వెళ్లాలని సిబ్బంది ఆమెకు సూచించినట్లు తెలుస్తోంది. దీంతో రహదారిని కేవలం వీఐపీ కాన్వాయ్ కోసం మాత్రమే నిలిపివేశారని ఆమె ఆరోపించినట్లు సమాచారం. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి పూర్తి వివరాలు, అధికారిక వివరణ ఇంకా స్పష్టంగా వెలువడాల్సి ఉంది. లద్దాఖ్‌లోని పర్వత ప్రాంతాల్లో ప్రతికూల వాతావరణం, రహదారి పరిస్థితులు, భద్రతా కారణాల దృష్ట్యా వాహనాల రాకపోకలను నియంత్రించడం సాధారణమేనని అక్కడి అధికారులు పేర్కొన్నారు.

## వన్ వేపై సర్‌ప్రైజ్ చెక్.. సామాన్యుడిలా బైక్‌పై కేబీఆర్‌కు సీపీ సజ్జనార్

హైదరాబాద్,

హెచ్-సిటి ప్రాజెక్టులో భాగంగా ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణ పనుల కారణంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఆగస్టు 18 నుంచి వన్- వే ట్రాఫిక్ విధానం అమలులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సీపీ సజ్జనార్ వన్ వే ట్రాఫిక్‌పై సర్‌ప్రైజ్ చెక్ నిర్వహించారు. సామాన్యుడిలా బైక్‌పై ప్రయాణిస్తూ ట్రాఫిక్‌ను పర్యవేక్షించారు. రోడ్ నంబర్ 45 నుంచి ఫిల్మ్‌నగర్ వరకు బైక్‌పై రెండు సార్లు తిరుగుతూ ట్రాఫిక్‌ను పరిశీలించారు. జంక్షన్‌లలో విధుల్లో ఉన్న పోలీసులతో ట్రాఫిక్‌పై సీపీ ఆరా తీశారు. మధ్యాహ్నం కూడా మరోసారి ట్రాఫిక్ సరళిపై పర్యవేక్షించారు. వన్‌వే కారణంగా తొలి రోజు వాహనదారులు కొంత అయోమయానికి గురైనప్పటికీ.. రెండో రోజు రాకపోకలు సాఫీగా సాగుతున్నాయని సజ్జనార్ తెలిపారు. అన్ని జంక్షన్‌లలో స్పష్టమైన సైన్‌బోర్డులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తగినంత మంది ట్రాఫిక్ సిబ్బందిని మోహరించినట్లు వెల్లడించారు. జీహెచ్ఎంసీ, నిర్మాణ సంస్థ సమన్వయంతో ఎ-జక్స్ పనులు జరుగుతున్నాయన్నారు. పనులు పూర్తయ్యే వరకు వాహనదారులు సహకారించాలని కోరారు. ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటించాలని ప్రజలకు సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

## ఆధునిక భారతదేశ నిర్మాణంలో రాజీవ్ గాంధీ కృషి అగ్రనేతల ఘన నివాళి..



న్యూఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

భారతదేశ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతలు ఇవాళ (ఆగస్టు 20) ఘన నివాళులు అర్పించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలు ఆయనకు అంజలి ఘటించారు. వారంతా రాజీవ్ గాంధీ స్మారక చిహ్నమైన వీరభూమిని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పార్టీ షేర్ చేసింది. ఈ సందర్భంగా ఆధునిక భారతదేశ నిర్మాణంలో రాజీవ్ గాంధీ కృషి ఎప్పటికీ స్మరించుకోతగినది అని కాంగ్రెస్ పేర్కొంది. అలాగే, దేశవ్యాప్తంగా ఉన్న ఆ పార్టీ శ్రేణులు నేడు మాజీ ప్రధాని జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నాయి. ఎక్కడికక్కడ రాజీవ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్నారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటున్నారు.

మరోవైపు రాజీవ్ గాంధీకి ప్రధాని నరేంద్ర మోదీ కూడా నివాళులు అర్పించారు. సద్భావనా దివస్ సందర్భంగా ఆయనను మోదీ స్మరించుకున్నారు. 'భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు' అంటూ ఎక్స్ వేదికగా మోదీ పోస్టు చేశారు.

### గుడ్‌విల్ డే..

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నేడు సద్భావనా దివస్ (గుడ్‌విల్ డే) జరుపుకుంటారు. ఈ రోజు మాజీ ప్రధాని ప్రతిపాదించిన విలువలను స్మరించుకుంటారు. ఇందులో జాతీయ ఐక్యత, శాంతి, సామరస్యం, యువతపై దృష్టి, లౌకికవాదం వంటి అంశాలు ఉన్నాయి. విభిన్న వర్గాల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం, కుల, మత, జాతి భేదాలకు అతీతంగా సోదరభావాన్ని పెంపొందించడం.. ఆధునిక, సమ్మిళిత దేశ నిర్మాణానికి దోహదపడేలా భారతీయ యువతను ప్రేరేపించడం వంటివి రాజీవ్ గాంధీ దార్శనికతలో భాగం. అంతేకాకుండా, భిన్నత్వంలో ఏకత్వం అనే భారతదేశ సంప్రదాయాలు, విలువలను నిలబెట్టడానికి ఆయన కృషి చేశారు. కాగా, ఇందిరా గాంధీ హత్య అనంతరం 1984వ సంవత్సరంలో భారతదేశానికి 40 ఏళ్ల వయసులో రాజీవ్ గాంధీ 6వ ప్రధానమంత్రి అయ్యారు.

## మంత్రి పొంగులేటి క్షమాపణ చెప్పడం సిగ్గుచేటు: ఎంపీ లక్ష్మణ్

న్యూఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈరోజు(గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. ఎవరు చెప్తే భూములను నిషేధిత జాబితాలో పెట్టారో మంత్రి పొంగులేటి చెప్పాలన్నారు. తెలంగాణలో ప్రజాపాలన లేదని.. దోపిడి పాలన ఉందని విమర్శించారు. భూదందాలు చేస్తూ ప్రజల భూములను లూటీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు నిషేధిత జాబితాలో చేరిందన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించిన భూములు నిషేధిత జాబితాలో పెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారంగా నడిపిస్తున్నారని వ్యాఖ్యానించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షమాపణలు చెప్పడం సిగ్గు చేటని ఎంపీ అన్నారు. అధికారులను బాధ్యులుగా చేయడం కాదని.. దీనికి ఆదేశించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 22 ఏ జాబితాను బహిర్గతం చేయాలన్నారు. ప్రజల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. 22ఏ భూములపై సీబీఐ విచారణకు ఆదేశించాలని.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలన్నారు. భూములు నిషేధిత జాబితాలో పెట్టారని స్వయంగా మంత్రి కోమటిరెడ్డి బహిరంగ వ్యాఖ్యలు చేశారని అన్నారు. తెలంగాణలో భూముల పేరుమీద కుంభకోణాలు, సెటిల్మెంట్, దందాలు బయట పడుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో భూములు కాజేయాలని చూస్తే రేవంత్ రెడ్డి పీసీసీగా ఉండి పోరాటం చేశారని.. భూములు కాపాడుతామని చెప్పారని గుర్తుచేశారు. అధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని రేవంత్ అన్నారని లక్ష్మణ్ తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో 22 లక్షల ఎకరాలు నిషేధిత జాబితాలో అంటే... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కోటి ఎకరాలను నిషేధిత జాబితాలోకి నెట్టిందని విమర్శించారు. వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని మంత్రులు దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. తెలంగాణ ప్రజల ఆస్తులు భద్రంగా ఉండాలంటే ఆర్మీని దింపాలని ఇటీవల హైకోర్టు వ్యాఖ్యలు చేసిందన్నారు. ఎవరి ఇళ్లు ఎప్పుడు నిషేధిత జాబితాలోకి వెళ్తుందో అని ప్రజలు భయపడుతున్నారని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

## విద్యార్థులు రోడ్లపై సమ్మె చేయడం బాధాకరం: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి

విద్యార్థుల భవిష్యత్ ను సిఎం రేవంత్ రెడ్డి పాతాళంలోకి తొక్కారని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్ పై రేవంత్ కు శ్రద్ధ లేదని, డబ్బు సంపాదించుకోవడంపైనే రేవంత్ శ్రద్ధ అని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. సిఎం పాలిటెక్నిక్ చేసి..పాలిటెక్నిక్స్ లోకి వచ్చారని, పాలిటెక్నిక్ విద్యార్థులు ఈసెట్ చేసి ఇంజనీరింగ్ లోకి పోతే తప్పు ఏంటి? అని విద్యార్థులతో రేవంత్ ఒక్క రోజైనా మాట్లాడారా? అని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. ఇంజనీర్లను క్రిమినల్ వేస్ట్ అని సిఎం మాట్లాడుతున్నారని, పిల్లలను సిఎం దగ్గరకు తీసుకెళ్లి మాట్లాడించాలని అన్నారు. తరగతి గదుల్లో ఉండాల్సిన బిడ్డలు రోడ్లపై ఉన్నారని, విద్యార్థులు రోడ్లపై సమ్మె చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రూ. 4వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ రోడ్డు వేస్తున్నారని, రూ.400 కోట్లు ఇస్తే పాలిటెక్నిక్ కళాశాలలు బాగుపడతాయని తెలియజేశారు. ఫోర్త్ సిటీ పేరుతో భూ దందా నడుస్తోందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు.

## మంత్రి పొంగులేటికి సవాల్.. వివరణ ఇచ్చే వరకు కదిలేది లేదు: ఏలేటి మహేశ్వర్ రెడ్డి..

హైదరాబాద్:

తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భారీ అవినీతికి తెరలేపారని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. మంత్రి అవినీతికి సంబంధించి అన్ని ఆధారాలు తన వద్ద ఉన్నాయని చెప్పారు. దీనిపై సీబీఐతో విచారణ జరిపించాలని, హౌస్ కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. అవినీతిపై చర్చకు సిద్ధమా? అంటూ మంత్రి శ్రీనివాస రెడ్డికి ఏలేటి మహేశ్వర్ రెడ్డి నిన్న (బుధవారం) సవాల్ చేశారు. తన సవాల్‌ను స్వీకరిస్తే అసెంబ్లీ మీడియా పాయింట్‌కు రావాలని కోరారు. ఈ మేరకు గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్‌కు ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేరుకున్నారు. తన సవాల్‌ను స్వీకరించి చర్చకు రావాలని మంత్రిని ఏలేటి మరోసారి డిమాండ్ చేశారు. తాను మధ్యాహ్నం 2 గంటల వరకు ఇక్కడే ఉంటానని, శ్రీనివాస రెడ్డి రావాలని డెడ్ లైన్ విధించారు. ఈ సందర్భంగా భూభారతి, 22ఏలో అక్రమాలు జరిగాయని ఆయన ఆరోపించారు. ఫీనిక్స్, రాఘవ కన్‌స్ట్రక్షన్ సంస్థలకు భూ బదలాయింపులు జరిగాయని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రజల భూములను లాక్కున్నారని మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. పొంగులేటి వచ్చి వివరణ ఇచ్చే వరకు తాను కదిలేది లేదని తేల్చి చెప్పారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి వివరణ ఇస్తారా? లేక పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇస్తారా? అంటూ సూటిగా ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌కు ఎవరొచ్చినా సరే తన వద్ద ఉన్న ఆధారాలను అందిస్తానని మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

## భారత దేశానికి కంప్యూటర్లను పరిచయం చేసింది రాజీవ్ గాంధే: అడ్లూరి లక్ష్మణ్

దేశ భవితకు పునాది వేసిన నేత రాజీవ్ గాంధీ.. ప్రపంచం గర్వించే విధంగా భారతదేశాన్ని నడిపించిన నాయకులు.. దేశ ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబం.. రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి.. ధర్మపురి: నేడు ప్రపంచ దేశాలతో పోటీపడి ప్రపంచం గర్వించే విధంగా భారతదేశం ఎదగడానికి కారణం దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని నంది చౌరస్తాలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో భారత దేశానికి కంప్యూటర్లను పరిచయం చేశారని గుర్తు చేశారు. వారి స్ఫూర్తితో మొదలైన కంప్యూటర్ ఈరోజు సాఫ్ట్ వేర్ రంగంలో భారతదేశానికి ప్రపంచ స్థాయి గుర్తింపు వచ్చిందని ప్రశంసించారు. లక్షలాదిమంది నైపుణ్యం పెంచుకొని ప్రపంచ దేశాల్లో సాఫ్ట్ వేర్ రంగాల్లో స్థిరపడ్డారని తెలియజేశారు. ాశ్రీంశీ =ఘుస - విద్యార్థులు రోడ్లపై సమ్మె చేయడం బాధాకరం: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దేశ భవిష్యత్తును నిర్ణయించే యువతకు ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ఓటు హక్కు వయసు 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి భారతదేశ ప్రజాస్వామ్యంలో యువతను భాగస్వాములను చేశారని అన్నారు. దేశ ఐక్యత కోసం రాజీవ్ గాంధీ అనేక కార్యక్రమాలు నిర్వహించి ముందుకు సాగారని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. దేశ ప్రజల కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ వంటి మహనీయులు ప్రాణ త్యాగాలు చేశారని మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. నేటి యువత రాజీవ్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని దేశ ఐక్యతకు సమగ్రతకు పాటుపడాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనపట్ల దినేష్ తో పాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు వేముల రాజు, సౌళ్ల భీమన్న తదితరులు పాల్గొన్నారు.



న్యూస్ వార్ వార్తా పత్రిక

సంపాదకీయం...

# ఈ అర్థరహిత యుద్ధం ఆగదా?

అమెరికా-ఇరాన్ మధ్య ఇప్పట్లో యుద్ధం ఆగేలా లేదు. గత జూన్‌లో కుదిరిన మధ్యంతర శాంతి ఒప్పందం గడువు సోమవారంతో ముగిసింది. ఈ ఒప్పందం ప్రకారం హర్మూజ్ జలసంధిని తిరిగి ప్రారంభించాల్సి ఉంది. 60 రోజుల పాటు సైనిక చర్యలను నిలిపివేయాల్సి ఉంది. కానీ ఇవేవీ జరగలేదు. సరికదా అటుఇటు పరస్పర దాడులు సాగుతూనే ఉన్నాయి. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై కూడా ఇరాన్ దాడులు ఆపడం లేదు. మంగళవారం ఓ వాణిజ్య నౌకపై గుర్తు తెలియని డ్రోన్ దాడి జరగడంతో ఒకరు మృతి చెందారు. ఇలాంటి పరిస్థితుల్లో హర్మూజ్ జలసంధి తమ స్వాధీనంలోకి వస్తుందని ట్రంప్ బెదిరిస్తున్నా ఇరాన్ ఏమాత్రం భయపడడం లేదు. ఎప్పటికైనా హర్మూజ్ జలసంధిపై ఆధిపత్యం తమదేనని ప్రకటిస్తోంది. దీనికి తోడు హర్మూజ్ జలసంధి మీదుగా నౌకాయానం ప్రణాళికలపై ఒమన్‌తో ఇరాన్ ఒప్పందం కుదుర్చుకోవడం ట్రంప్‌కు మింగుడుపడడం లేదు. హర్మూజ్ వ్యవహారంలో ఒమన్ జోక్యం చేసుకుంటే తాము బాంబు దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్‌పై యుద్ధానికి మిత్రదేశాలు జపాన్, ఫ్రాన్స్, బ్రిటన్ తదితర దేశాలు ట్రంప్‌కు కలిసి రావడం లేదు. దక్షిణ కొరియా కూడా ట్రంప్ ప్రతిపాదనకు దూరం కావడంతో ఉత్తర కొరియాతో సయోధ్యకు ముందడుగు వేస్తున్నారు. ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ తనకు మంచి మిత్రుడయ్యాడని పొగడ్తలతో ట్రంప్ ముంచెత్తుతున్నారు. దక్షిణ కొరియాతో తలపెట్టిన సంయుక్త విన్యాసాల్లో పాల్గొనే అమెరికా సైనిక బలగాల సంఖ్యను ట్రంప్ సగానికి సగం తగ్గించేశారు. అందుచేత ట్రంప్ ఎప్పుడు, ఎవరిని అక్కున చేర్చుకుంటారో ఎవరిని దూరం చేస్తారో తెలియడం లేదు.

ఈ నేపథ్యంలో అణ్వాయుధాల నియంత్రణ పేరుతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌పై అణుదాడులు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. అగ్రరాజ్యం అణుదాడులను ప్రారంభిస్తే ప్రపంచం మొత్తం రణరంగంగా మారిపోవడమే కాదు, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఏర్పడుతుంది. ఇదిలా ఉండగా ట్రంప్ రణదాహానికి స్వంత అమెరికాలోనే తీవ్ర వ్యతిరేకత ఎక్కువవుతోంది. ఇరాన్‌తో యుద్ధానికి సిద్ధంగా సాగర జలాల్లో తిష్టవేసిన నౌకాదళం తీవ్ర నిరాశా నిస్పృహల్లో మునిగి తేలుతోంది. ఈ విషయంలో అమెరికా ఎదుర్కొంటున్న సవాళ్లు కేవలం సైనిక సరఫరాలు, లాజిస్టిక్స్‌కు మాత్రమే పరిమితం కాలేదు. అమెరికా నావికాదళం ఎంత నరకయాతన అనుభవిస్తున్నారో అబ్రహం లింకన్ విమాన వాహక నౌకపై నెలకొన్న పరిస్థితులు బయటపెడుతున్నాయి. దాదాపు తొమ్మిది నెలలుగా సముద్రం లోనే మనుగడ సాగిస్తున్న ఈ యుద్ధ నౌకలో నావికులు మానసికంగా, భౌతికంగా తీవ్ర క్షోభను అనుభవిస్తున్నారు. కొన్ని నెలలుగా తమ స్వంత నౌకాశ్రయానికి వెళ్లే అవకాశం లేక, కుటుంబాలకు దూరంగా జలదిగ్బంధంలో చిక్కుకోవడం, నిత్యావసరాల కొరత, తాగునీరు, పారిశుద్ధం సమస్యలు, నిరంతర యుద్ధ కార్యకలాపాలు వీరి మనోనిబ్బరాన్ని దెబ్బతీస్తున్నాయి. వీరి మానసిక ఆరోగ్య సమస్యలు తీవ్ర రూపం దాల్చినట్టు, కొంతమంది నావికులు ఆత్మహత్యకు యత్నించినట్టు కొన్ని నివేదికలు వెల్లడించాయి. అయితే ట్రంప్ ప్రభుత్వం మాత్రం ఇవేవీ పట్టించుకోవడం లేదు. నౌకాదళ నాయకత్వ సిబ్బంది సహనాన్ని ప్రశంసిస్తోంది. వారికి మానసిక ఆరోగ్య సహాయం అందిస్తున్నామని చెబుతోంది. వీరి సమస్యలను తక్కువ చేసి సైనిక నాయకత్వం చూపిస్తోందని నావికుల కుటుంబీకులు ఆందోళన చెందుతున్నారు. నౌకలోని పరిస్థితులను స్వయంగా పరిశీలించాలని సైనిక నాయకత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. వియత్నాంతో అమెరికా యుద్ధం సాగించినప్పుడు 326 రోజుల పాటు సాగిన మిషన్ అత్యంత సుదీర్ఘమైన రికార్డును నెలకొల్పింది. అదే రీతిలో అబ్రహం లింకన్ నౌక నిరంతరం ఉంటున్నట్టు రికార్డులు చెబుతున్నాయి. ఇరాన్‌పై తలపెట్టిన యుద్ధాన్ని ఏ విధమైన స్పష్టత లేకుండా ఎప్పటికప్పుడు లక్ష్యాలను మార్చుకుంటూ ట్రంప్ ప్రభుత్వం ఎలా కొనసాగిస్తోందో చెప్పడానికి లింకన్ నౌకే సాక్షం. ఈ నరకయాతన భరించలేక ఇటీవల ఈ నౌకకు చెందిన ఇద్దరు నావికులు సముద్రం లోకి దూకి ప్రాణాలు కోల్పోయారు. అయినా ట్రంప్‌కు చీమకుట్టినట్టయినా అనిపించడం లేదు. వియత్నాం యుద్ధ సమయంలో అమెరికాలో భారీ ఎత్తున యుద్ధ వ్యతిరేక ప్రజా ఉద్యమాలు చెలరేగాయి. చివరకు అమెరికా ప్రభుత్వం ఆ యుద్ధంనుంచి వైదొలగక తప్పలేదు. ఈ అనుభవాలను ట్రంప్ పాలక వర్గం ఇంకా నేర్చుకోవడం లేదు. ఈ హైపర్ కనెక్టెడ్ ప్రపంచంలో అధికారంలో ఉన్న పెద్దలు ప్రజల కళ్లకు గంతలు కట్టడానికి ప్రయత్నిస్తున్నా అది రానురాను కష్టంగా పరిణమిస్తోంది. ఇరాన్ యుద్ధం తో ట్రంప్ ప్రజాదరణ బాగా తగ్గిపోయింది. రష్యాలో కూడా ఇలాంటి పరిస్థితి కనిపిస్తోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్‌పై అంతులేని యుద్ధాన్ని సాగించడం రష్యాలోని ప్రజల్లో చాలావరకు అసంతృప్తి కనిపిస్తోంది. రష్యాలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఏకైక యుద్ధ వ్యతిరేక పార్టీ అయిన 'యాబ్లోకో'ను రష్యా ప్రభుత్వం నిషేధించింది. ఒక పార్టీని నిషేధించినంత మాత్రాన ప్రజా వ్యతిరేక ఉప్పెనను అడ్డుకోవడం సాధ్యమవుతుందా? అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇలాంటి ఫాసిస్టు చర్యలతో రణ పిపాసిగా చెలరేగుతున్నారు. ఇలాంటి అర్థరహిత యుద్ధాల్లో నిరంతరం యువకులు ప్రాణాలు కోల్పోతుంటే అధికారంలో ఉన్న పెద్దలు తమ విధానాలను పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోవలసి ఉంటుంది. లేకపోతే అదే నియంతృత్వ, దురహంకారం అగ్రరాజ్యానికే తీవ్ర ఇబ్బందులను తెచ్చిపెట్టవచ్చు.



# 22/ఏ సమస్యకు ఫాస్ట్ ట్రాక్ పరిష్కారం

## ప్రతి కేసును వేగంగా పరిష్కరించాలి

## పరిస్థితిని పర్యవేక్షించిన మంత్రి పొంగులేటి

## అధికారులకు టెలికాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం



హైదరాబాద్,

షేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న గందరగోళానికి త్వరితగతిన తెరదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫాస్ట్‌ట్రాక్ విధానంలో చర్యలు చేపట్టిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. 22/ఏ జాబితాలో భూమి ఉందనే ఒక్క కారణంతోనే రిజిస్ట్రేషన్ దరఖాస్తులను తిరస్కరించవద్దని, ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించి అర్హులైన వారికి ఎలాంటి జాప్యం లేకుండా న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి పొంగులేటి 22/ఏ అంశంపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లతో నిరంతరం సంప్రదింపులు జరిపారు. మంత్రి ఆదేశాల మేరకు కలెక్టర్లు సబ్ రిజిస్ట్రార్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడంతో పాటు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ. 22/ఏ జాబితాలో భూమి ఉందనే కారణంతో మాత్రమే రిజిస్ట్రేషన్‌ను నిలిపివేయడం లేదా తిరస్కరించడం చేయవద్దని ప్రతి కేసును సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. సంబంధిత భూమి 22/ఏ నిషేధిత జాబితాలోకి ఎందుకు వచ్చింది? అందుకు సంబంధించిన రికార్డులు ఏమి చెబుతున్నాయి? ప్రస్తుతం భూమి వాస్తవ పరిస్థితి ఏమిటి? హక్కుదారుడి వద్ద ఉన్న పత్రాలు ఏమిటి? గతంలో జరిగిన రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ రికార్డుల్లోని వివరాలు ఏమిటి? వంటి అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేని వాటికి రిజిస్ట్రేషన్ ఎందుకు సాధ్యం కాదో దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని, నిబంధనల ప్రకారం ముందుగా చెల్లించిన రిజిస్ట్రేషన్ ఫీజును తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 22/ఏభూముల విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు, ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రజల హక్కులను కాపాడుతూనే ప్రభుత్వ భూములను కూడా పరిరక్షిస్తూ, ప్రతి కేసును చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. 22/ఏ సమస్యను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరిస్తున్న ప్రభుత్వ చర్యలకు ప్రత్యక్షంగా లబ్ధి పొందిన కొందరు తమ అనుభవాన్ని వెల్లడించారు.

# సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం - ప్రజలతో మమేకమే లక్ష్యంగా పీఏసీ సమావేశం

నిజామాబాద్,

జిల్లా కేంద్రంలోని దుబ్బలో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కాంగ్రెస్ పీఏసీ సమావేశం జరిగింది. సమావేశానికి మంత్రి సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, గ్రామస్థాయి నుంచి పార్టీ విస్తరణ, ప్రజా సమస్యలపై పోరాట కార్యాచరణ తదితర అంశాలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తున్న డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ జిల్లాలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, నిజామాబాద్ కార్పొరేషన్ అర్బన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, కామారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, పీఏసీ సభ్యులు, డీసీసీ నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం, ప్రజలతో మమేకమే లక్ష్యంగా ఈ సమావేశం విజయవంతంగా ముగిసింది.

# ఏలేరు ఆయకట్టుకు సాగు, తాగునీటి సరఫరాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

అమరావతి, ):

ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు సాగు, తాగు నీటి సరఫరా పై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సూచనల మేరకు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. బుధవారం అసెంబ్లీలో యల్లసిరి కెనాల్ పనులు, ఏలేరు జలాశయం పరిధిలోని ఆయకట్టుకు నీటి సరఫరాపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి నిమ్మల సమాధానం ఇచ్చారు. ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు, స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి క్షేత్రస్థాయిలో ఇటీవలే పరిశీలనలు చేపట్టామని మంత్రి తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేలోపు ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు నీరందించాలనే ముందుచూపుతో నాడు చంద్రబాబు పురుషోత్తపట్నం లిఫ్ట్ స్కీంను నిర్మించారని పేర్కొన్నారు. సూపర్ ఎల్‌నినో వంటి క్లిష్ట వాతావరణ పరిస్థితుల్లోనూ 53 వేల ఎకరాల ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు, 1.48 లక్షల ఎకరాల పుష్కర ఆయకట్టుకు సాగు, తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే పోలవరం ఎడమ కాలువ పనులపై రూ.1,800 కోట్లు ఖర్చు చేసి, అత్యంత క్లిష్టమైన పాంపా, తాండవ, ఏలేరు నదుల క్రాసింగ్ పనులతో పాటు 11 హైవే క్రాసింగ్ వంతెనల పనులను పూర్తి చేశామని తెలిపారు. పురుషోత్తపట్నం లిఫ్ట్ స్కీంతో పాటు పోలవరం ఎడమ కాలువ పనులను ముందుకు తీసుకెళ్లడం వల్లే ఏలేరు ఆయకట్టుకు సాగు, తాగు నీరు అందించే పరిస్థితి ఏర్పడిందని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు సాగునీటి అవసరాల కోసం 950 క్యూసెక్కుల నీటిని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఏలేరు ఆయకట్టుకు ఇప్పటివరకు 2.6 టీఎంసీల నీటిని పంపిణీ చేశామని మంత్రి వెల్లడించారు. గత ఐదేళ్ల పాలనలో ఏలేరు నదీగర్భంలో జరిగిన అక్రమ ఇసుక తవ్వకాల కారణంగా బెడ్ లెవల్ పడిపోయిందని, దీంతో గ్రావిటీ ద్వారా నీటిని అందించలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో 548 ానడఓ పనులకు రూ.25 కోట్లు మంజూరు చేసి పనులు చేపట్టిందని తెలిపారు. ఎల్‌నినో వంటి క్లిష్ట పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఏలేరు ఆయకట్టుకు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మరో రూ.15.84 కోట్లతో ఓ అండ్ ఎం పనులకు ప్రతిపాదనలు పంపామని మంత్రి వెల్లడించారు.

# త్యాగం మీది? అండ మాది

## వెలిగొండ నిర్వాసితులకు మరో రూ.200 కోట్ల పరిహారం

## నిర్వాసిత కుటుంబాలకు చెక్కు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

## ఇప్పటి వరకూ రూ.518 కోట్లు పరిహారం చెల్లింపు

అమరావతి,

: వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభోత్సవానికి గడువు దగ్గర పడుతున్న వేళ... నిర్వాసిత గ్రామాల ప్రజలకు పరిహారం అందిస్తూ ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు, ఇళ్లు కోల్పోయి త్యాగాలు చేసిన నిర్వాసిత కుటుంబాలకు అండగా నిలుస్తోంది. జూన్ 27న రూ.300కోట్లు అందించిన ప్రభుత్వం బుధవారం ముంపు బాధితులకు మరో రూ.200 కోట్ల పరిహారాన్ని ప్రభుత్వం అందించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు శాసన సభ ఆవరణలో నిర్వాసిత కుటుంబాలకు రూ.200 కోట్ల చెక్కును అందజేశారు. ఇప్పటి వరకూ వెలిగొండ నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం రూ.518 కోట్లను పరిహారంగా అందించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... ప్రాజెక్టుల నిర్మాణం కోసం రైతులు, నిర్వాసితులు చేసిన త్యాగాలను ప్రభుత్వం గుర్తిస్తోందని వ్యాఖ్యానించారు. మిగతా పరిహారం సొమ్మునూ త్వరలోనే విడుదల చేస్తామని తెలిపారు. వెలిగొండ నిర్వాసితులను ఆదుకున్నది తమ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. మంచి చేసే ప్రభుత్వాలను గుర్తించాలని అన్నారు. భూములు, ఇళ్లను కోల్పోయిన తమకు ప్రభుత్వం అండగా నిలిచి పరిహారం అందించడం పట్ల నిర్వాసితులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.రూ.518 కోట్ల మేర పరిహారం అందజేతవెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా సర్వం కోల్పోతున్న బాధితులకు అన్ని విధాలా అండగా నిలిచేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. సొంతంగా ఇళ్లు నిర్మించుకున్నందుకు గానూ ఓటీఎస్ కింద 2,557 కుటుంబాలకు ప్రభుత్వం రూ.318 కోట్ల మేర పరిహారం ఇప్పటికే చెల్లించింది. మరో 1,600 కుటుంబాలకు ఓటీఎస్ కింద రూ.200 కోట్లు పరిహారానికి సంబంధించి చెక్కును బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వాసితులకు అందించారు. దీంతో నిర్వాసితులకు ఇప్పటి వరకు పరిహారం కింద 4,157 కుటుంబాలకు రూ.518 కోట్లను ప్రభుత్వం చెల్లించినట్టైంది. నిర్వాసితుల కోసం 7 పునరావాస కాలనీల్లో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. వేములకోట మినహా మిగిలిన 6 కాలనీల్లో మౌలిక సదుపాయాల పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయి. దీంతో ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలు ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో నిర్మించిన ఇళ్లకు తరలి వెళ్తున్నాయి.

# ప్రత్యక్ష ఎన్నికలతో ప్రయోజనాలు

## నేరుగా ఎన్నికైన వారికి ప్రజల్లో ఆదరణ

## అసెంబ్లీలో మంత్రి నారాయణ వెల్లడి

అమరావతి,

ప్రత్యక్ష ఎన్నికల ద్వారా మేయర్, మున్సిపల్ చైర్మన్ ఎంపికతో అనేక ప్రయోజనాలు ఉంటాయని మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఎన్నికల్లో నేరుగా ఎంపికైన వారికి బలమైన ప్రజామోదం ఉంటుందని అన్నారు. బుధవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. కౌన్సిలర్లు, కార్పొరేటర్ల ప్రభావం మేయర్, మున్సిపల్ చైర్మన్‌పై ఉండదని స్పష్టం చేశారు. వీరిద్దరు వేగవంతమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. అలాగే సుదీర్ఘ అభివృద్ధి ప్రణాళికలు అమలుపరిచే అవకాశం ఉంటుందని అన్నారు. వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులు వేగవంతం చేయవచ్చునని చెప్పారు. పెట్టుబడిదారులు, పరిశ్రమలు, పర్యాటక రంగాన్ని మేయర్, చైర్మన్ యాక్టివ్‌గా ప్రమోట్ చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాదు.. వీరిద్దరిపై రాజకీయ ప్రభావం తగ్గుతుందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకూ అవసరమైన పనులు చేసే అవకాశం ఉంటుందని అన్నారు. అంతకుముందు అసెంబ్లీలో పురపాలక శాసనాల 4వ సవరణ బిల్లును మున్సిపల్ పరపాలన శాఖ మంత్రి నారాయణ ప్రవేశపెట్టారు. దీనికి సంబంధించిన చట్ట సవరణ చేస్తూ ప్రవేశపెట్టిన బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దీంతో ఇకపై మేయర్, మున్సిపల్ చైర్మన్ ఎంపిక ప్రత్యక్ష ఎన్నికల ద్వారా జరగనుంది. ఇప్పటి వరకూ వీరిద్దరిని పరోక్ష పద్ధతిలో ఎన్నుకుంటున్న సంగతి తెలిసిందే.

న్యూస్ వార్
వార్తా పత్రిక

# సేవా కార్యక్రమాల్లో పాల్గొంటే క్రమశిక్షణ చర్యలా?

**– రాజకీయ పార్టీల వైఖరి పై ఇ.ఎల్.వి. భాస్కర్ దిగ్భ్రాంతి**

**హైదరాబాద్ ఆగస్టు 20 (న్యూస్ వార్ )**

యువతలో మార్పు మొదలైందని సామాజిక సేవా దృక్పథంతో తాను ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై తనతో కలిసి సమాజ సేవలో పాల్గొనడానికి యువత ముందుకు వస్తుందని ఇది చాలా హర్షనీయమైన పరిణామం అని భాస్కర్ పేర్కొన్నారు. అయితే యువతలో వస్తున్న ఈ మార్పును జీర్ణించుకోలేని రాజకీయ పార్టీలు. యువత ఎప్పుడు తమ కనుసన్నలో తమ పార్టీ జెండాలు మోస్తూ పార్టీ అనుయాయులుగా ఉండాలనే ఉద్దేశంతో తన సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న యువతపై ఆయా పార్టీలు క్రమశిక్షణ చర్యలు తీసుకొని తమ పార్టీ సభ్యత్వం నుండి వారిని బహిష్కరించడం సరికాదని అన్నారు. ప్రధానంగా రాజకీయ పార్టీల లక్ష్యం ప్రజాసేవనే అని అలాంటి సేవా భావన ఉన్న యువతను తాము ఎందుకు దూరం చేసుకుంటున్నారు అర్థం కావడం లేదని అన్నారు. భాస్కర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు అందుకుంటున్న వారు ఏ పార్టీ వారని ఎప్పుడూ చూడలేదని అన్ని పార్టీల వారికి అవసరమైన సేవను అందించానని, తన సేవా కార్యక్రమాల్లో అన్ని రాజకీయ పార్టీలను ప్రజాసంఘాలను కూడా కలుపుకొని వెళ్తున్నానని తెలియజేశారు. తనకు అన్ని పార్టీలు సమానమే అని, అన్ని పార్టీల నేతలతో సంబంధాలు ఉన్నాయని అది వ్యక్తిగత పరిచయం మాత్రమే అని ఆయన తెలియజేశారు. నేటి యువతలో సామాజిక సేవా దృక్పథం కలిగి ఉండటం ఎంతో గొప్ప విషయమని అలాంటి యువతను రాజకీయ పార్టీలు దూరం చేసుకోవచ్చు కానీ మా ఫౌండేషన్ మాత్రం ఎప్పటికీ వారిని దూరం చేసుకోదని, భాస్కర్ ఫౌండేషన్ వారికి అండగా ఉండి వారి ద్వారా ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా ప్రజలకు అందిస్తామని అన్నారు. సంకుచిత మనస్తత్వంతో ఫౌండేషన్ ను అణిచివేయాలని చూడటం సరికాదని, మారుతున్న కాలానికి అనుగుణంగా యువతలో మార్పు మొదలైందని ఇంకా యువతను తప్పుదోవ పట్టించాలని రాజకీయ పార్టీలు చూడటం మానుకోవాలని వారిలో కూడా మార్పు రావాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా తమ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని భవిష్యత్తులో కూడా అలాగే కొనసాగుతాయని ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని ఈ సందర్భంగా ఇఎల్ వి భాస్కర్ స్పష్టం చేశారు.



## భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి అరవింద్ లింబావలితో ఇ.ఎల్.వి. భాస్కర్



భాస్కర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండు నూరేళ్ళ జీవించాలని, రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

# ప్రమాణాల పర్వం అటకెక్కినట్లేనా ?

**చండూరు ఆగస్టు 20 (న్యూస్ వార్ )**

గత మూడు రోజులుగా చండూరు కేంద్రంగా నియోజకవర్గస్థాయిలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య జరుగుతున్న మాటల యుద్ధం ఒక దశలో పరాకాష్టకు చేరి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రమాణాలు చేయాలి. అనే స్థాయి వరకు చేరింది. వివరాల్లోకి వెళితే కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కొనసాగింపుకై బిఆర్ఎస్ పార్టీ చండూరు సెంటర్లో నిర్వహించిన ధర్నాలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వ విధి విధానాలను తీవ్రంగా విమర్శించారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే వైఖరిని తప్పుపడుతూ సాగిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాటల ప్రవాహంలో చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం పై కూడా ఆరోపణలు చేస్తూ బస్ షెల్టర్ మార్పు విషయంలో డబ్బులు చేతులు మారినట్టు ఆరోపించారు. వారు చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ ప్రకంపనలు సృష్టించగా మరునాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్మీట్ పెట్టి నిరాధార ఆరోపణలు చేయడం సరికాదు. రుజువులు చూపించమంటూ నిలదీశారు. అలాగే శనివారం రోజు స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో ఈ విషయంపై ప్రమాణం చేయడానికి రమ్మని సవాల్ విసిరారు. ఈ ప్రెస్ మీట్ పై కౌంటర్ ప్రెస్ మీట్ పెట్టిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు. వారి ప్రసంగంలో తాము కాంగ్రెస్ పార్టీ నాయకులను కానీ, మున్సిపల్ పాలకవర్గాని కానీ, ప్రమాణం చేయమని కానీ, చేద్దామని కానీ అనలేదని. కేవలం ప్రజలు అనుకుంటున్న విషయాన్ని మాత్రమే తాము ఉద్ఘాటించడం జరిగిందని తెలియజేస్తూ, తమ నాయకుని ప్రసంగంలో మండలానికో షాడో ఎమ్ ఎల్ ఏ ద్వారా వసూళ్ల పర్వం జరుగుతుంది. అన్న విషయానికి ఉదాహరణగా ఉకోండి గ్రామంలో ధాన్య సేకరణలో జరిగిన అవినీతి అందుకు కారణమైన కుంభం శ్రీనివాస్ రెడ్డి ఉదంతాన్ని ఉదాహరించారు. మరి మీరు నీతిమంతులు అయితే, శ్రీనివాస్ రెడ్డి చేత ప్రమాణం చేయించండి. అంటూ ప్రతి సవాల్ విసిరారు. తాము కాంగ్రెస్ పార్టీ సవాల్ స్వీకరించి శనివారం రోజు ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రమాణం చేయడానికి వస్తున్నట్లుగా ఎక్కడ చెప్పలేదు. కాబట్టి ఈ విషయంపై బీఆర్ఎస్ స్పందించ లేదనే చెప్పవచ్చు. మరి కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన ప్రతి సవాల్ స్వీకరించి శనివారం రోజు కుంభం శ్రీనివాస్ రెడ్డి చేత కూడా ప్రమాణం చేయించగలరా?
లేక టిఆర్ఎస్ పార్టీ తమ సవాల్ స్వీకరించలేదు కాబట్టి తాము కూడా ప్రమాణ కార్యక్రమాన్ని రద్దు చేసుకుంటారా...? ? ?...




# చండూరులో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**చండూరు ఆగస్టు 20 (న్యూస్ వార్)**

స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతిని పురస్కరించుకొని ఈరోజు చండూరు మండల రాజీవ్ గాంధీ సర్కిల్ వద్ద కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి టౌన్ పార్టీ అధ్యక్షులు ఐతరాజు మల్లేష్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ కోడిగిరి బాబు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నజీరుద్దీన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోలింగస్వామి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కట్ల బిక్షం, భూతరాజు ఆంజనేయులు, మాజీ సర్పంచ్ సాఫీద్ రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇరిగి రాజు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అశోక్ పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎల్ నినో ప్రభావంపై రైతులకు అవగాహన

**చౌటుప్పల్ ఆగస్టు 20 (న్యూస్ వార్)**

ఎల్ నినో పరిస్థితుల ప్రభావం గురించి అంకిరెడ్డిగూడెంలో ఏఈఓ శ్రీమతి వీణ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో అనావృష్టి పరిస్థితులు ఏర్పడతాయని, ఈ పరిస్థితుల్లో వరి పంట వేస్తే పంట దిగుబడి తగ్గుతుందని కాబట్టి ఆరుతడి పంటలు వేసుకోవాలని కంది , పెసర మినుము బొబ్బర్లు శనగలు , ఉలువలు , కూరగాయలు , పంటలు వేసుకోవడం వలన రైతులు సత్వర లాభాలు పొందగలుగుతారని ఆమె తెలియజేశారు. సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి రైతు భూమిని ఖాళీగా ఉంచకుండా ఏదో ఒక పంట తప్పనిసరి వేసుకోవాలని లేనిచో ప్రభుత్వం ఇచ్చే పథకాలు పొందలేరని అన్నారు. ఈ రైతు అవగాహన సదస్సులో కాకులారం మల్లారెడ్డి,దొడ్ల సెట్టయ్య,పర్నిరామచంద్ర రెడ్డి,ఇటికాల నర్సిరెడ్డి, భీమగొని బాలరాజ్, నరసింహ, పెంటయ్య,జంగయ్య,ముద్దం సెట్టయ్య, వెంకటేశం,శ్రీనుతో పాటు గ్రామంలోని పలువురు రైతులు పాల్గొన్నారు.




## పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికై పాదయాత్ర

**చౌటుప్పల్ ఆగస్టు 20 (న్యూస్ వార్)**

యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగుల్లో ఉన్న సాగునీటి సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి, పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 29,30,31, తేదీల్లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు. ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్. మున్సిపల్ కమిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ. జిల్లా ఏర్పడి దశాబ్దం గడిచిన ముఖ్యమైన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాలేదని విమర్శించారు. బస్వాపురం, గంధ మల్ల, చర్లగూడెం, ధర్మారెడ్డి పల్లి, పిల్లాయిపల్లి, పునాదిగాని కాలువ లకు నిధులు కొరత నివారించి నిర్ణీత గడువులోపు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మూసి ప్రక్షాళన, గోదావరి జలాల అనుసంధానం కై జిల్లా డిపిఆర్ ప్రకటించి నిధులు విడుదల చేయాలని కోరారు. మూడు రోజుల పాదయాత్ర అనంతరం ఆగస్టు 31న ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, ఎండి పాషా,గోశిక కరుణాకర్, బండారు నరసింహ, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, దండా అరుణ్ కుమార్, భావండ్లపల్లి స్వామి, బొడ్డు అంజిరెడ్డి, కనకయ్య, సప్పిడి శ్రీనివాసరెడ్డి, పర్ని ధర్మారెడ్డి, గుణముని ఐలయ్య, తూర్పునూరి మల్లేశం, ఆర్టిఓ పాషా, పాల్గొన్నారు.




## స్వర్గీయ రాజీవ్ గాంధీ 82 వ జయంతి వేడుకలు

**చౌటుప్పల్ ఆగస్టు 20 (న్యూస్ వార్)**

లక్కారంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన అనంతరం నాయకులు మాట్లాడుతూ భారత దేశానికి రాజీవ్ గాంధీ సేవలను కొనియాడుతూ, దేశానికి కంప్యూటర్ టెక్నాలజీ వ్యవస్థను అందించి సాంకేతిక విప్లవానికి నాంది పలికాడనీ, 18సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించడా నీ దేశ సమానత్వం కోసం ప్రాణ త్యాగం చేశాడని తెలిపారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల ఉ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ తిగుళ్ళ చంద్రయ్య, కో ఆప్షన్ మెంబర్లు బాబా షరీఫ్, పస్తం గంగారాం, దేవాలయ చైర్మన్ బొబ్బిల్లా మురళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు డిల్లీ చంద్రకళ, పబ్బు శ్రీకాంత్,బోయ వెంకట్,చిమ్ముల వెంకట్ రెడ్డి, శంకర్ నాయక్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్క శ్రీనాథ్,బత్తుల శ్రీహరి, షాది ఖాన చైర్మన్ ఎం డి కరీం,ఆవుల యేసు,లచ్చునాయక,బండమీద వెంకటేశం,తోరుపూనూరి శ్రీకాంత్, కడగంచి జనార్ధన్, పాశం కృష్ణ, కొండె నరసింహ, ఉదరీ రమేష్, నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,